# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 101 గుంటూరు, ఆదివారం 21- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

## సీఎం విజన్ ఎలా ఉండబోతోంది?




**అమరావతి, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్లాస్టిక్ అనేది కేవలం చెత్త కాదు, అది భవిష్యత్తుకు ముప్పు. నీటిలో కరగదు, నేలలో కలవదు, మన శరీరంలోకి మాత్రం చొచ్చుకుపోతుంది. చేపల కడుపులో ప్లాస్టిక్, మన ప్లేట్‌లో అదే ప్లాస్టిక్. అందుకే ప్లాస్టిక్‌కు బ్రేక్ వేయాలంటున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మరి ప్లాస్టిక్ రహత రాష్ట్రంగా మార్చేందుకు ఏపీ సీఎం విజన్ ఎలా ఉండబోతోంది.?ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం డెడ్‌లైన్ పెట్టుంది. ఈసారి మాటలకే కాదు, మన అలవాట్లకూ పరీక్ష అని ఏపీ సీఎం చంద్రబాబు అంటున్నారు. జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారాలని లక్ష్యాన్ని ఖరారు చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన సందేశం ఇచ్చారు. అయితే ఈలక్ష్యం చేరుకోవాలంటే ప్రభుత్వమే కాదు, ప్రజలు భాగస్వామ్యం కావాలంటున్నారు. చట్టం చేస్తే భయం ఉంటుంది, అలవాటు మార్చితే ఫలితం ఉంటుందంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు ప్లాస్టిక్ సమస్య కొత్తది కాదు. పట్టణాల్లో డ్రెయిన్లు మూసుకుపోవడం, గ్రామాల్లో కాలువల్లో ప్లాస్టిక్ పేరుకుపోవడం, తీర ప్రాంతాల్లో సముద్రంలోకి చెత్త చేరడం, ఇవన్నీ రాష్ట్రం ఎన్నాళ్లుగానో చూస్తున్న వాస్తవాలు. ముఖ్యంగా వ్యవసాయ రాష్ట్రమైన ఏపీలో నేలలో కలిసిపోయే ప్లాస్టిక్ వల్ల భూమి సారవంతం దెబ్బతింటోంది. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అనే ఆలోచన పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు, వ్యవసాయం%-%ఆరోగ్యం%-%పర్యాటకం అన్నింటికీ సంబంధించిన సమగ్ర విజన్‌గా చూస్తోంది ఏపీ సర్కార్.ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని మూడు స్థాయిల్లో అమలు చేయాలనుకుంటోంది. మొదటిది %-% పాలసీ స్థాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై కఠిన నియంత్రణలు, ప్రత్యామ్నాయాల వినియోగానికి ప్రోత్సాహం, ప్రభుత్వ కార్యాలయాలు పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మారడం. రెండోది %-% గ్రామం నుంచి నగరం వరకూ అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయడం. పంచాయతీల్లో చెత్త వేరు చేసే విధానం, తడి%-%పొడి చెత్తకు స్పష్టమైన విభజన, ప్లాస్టిక్

2 లో

## అమరజీవి జలధార పథకానికి శంకుస్థాపన చేసిన పవన్ కల్యాణ్




**అమరావతి, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేయనున్నారు.ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే ఈ 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' పట్ల అభినందనలు తెలియజేసినందుకు మిత్రుడు, సహచర మంత్రివర్యుడు నారా లోకేశ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారిని నిరంతరం స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు, ఆవిడ జన్మించిన గోదావరి నేల నుంచి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్ లో స్పందించారు

## ఇకపై అన్ని స్కూళ్లల్లో 'ముస్తాబు'.. సర్కార్ ఉత్తర్వులు జారీ



**అమరావతి, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత తీసుకురావడంతో పాటు పర్యవేక్షణ చేసేందుకు ముస్తాబు కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చింది. 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు అన్ని తరగతుల్లో వెంటనే అమల్లోకి తీసుకువస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.పార్వతీపురం మన్యం జిల్లాలో ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి విజయవంతంగా అమలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమల్లోకి తీసుకువస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ, ఎయిడెడ్ , ప్రైవేటు, గురుకులాలు, వసతి గృహాలు, కళాశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేయాలని సర్కార్ స్పష్టం చేసింది.

కార్యక్రమం అమలు చేసే తీరు, విధివిధానాలు తెలియజేస్తూ వెంటనే అమల్లోకి తేవాలని ఆదేశాలు జారీ చేసింది. పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంచడం సహా క్రమశిక్షణ , మంచి వ్యక్తిత్వం అలవర్చేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటాం

**కృష్ణా, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు (శనివారం) పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకు నేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరా వృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు.

సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని

2 లో



## మొదటి, చివరి క్రష్ ఆమెనే

**అమరావతి, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో సరదాగా, స్ఫూర్తిదాయకంగా గడిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన 'హలో లోకేశ్' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు వ్యక్తిగత, రాజకీయ, సామాజిక ప్రశ్నలకు ఆయన ఎంతో ఓపికగా, ఆసక్తికరంగా సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఎన్.శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఓ విద్యార్థిని, "మీ అమ్మగారు మిమ్మల్ని మొదటిసారి ఎప్పుడు, ఎందుకు కొట్టారు?" అని అడిగిన ప్రశ్నకు లోకేశ్ నవ్వుతూ స్పందించారు. "మా అమ్మ ఇప్పటికీ రెండు దెబ్బలు కొడతారు. తల్లికి చెప్పలేని ఏ పనీ చేయకూడదని చాగంటి గారు చెప్పారు. నేను ఈ స్థాయికి రావడానికి కారణం మా అమ్మగారే. ఆమె నుంచే క్రమశిక్షణ నేర్చుకున్నాను. అమ్మ ప్రేమ అనేది షరతులు లేనిది. ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలి" అని



ఆయన ఉద్వేగంగా చెప్పారు. ఇక, మీ ఫస్ట్ క్రష్ ఎవరు? అని మరో విద్యార్థి ప్రశ్నించగా... తన భార్య బ్రహ్మణి తన మొదటి, చివరి క్రష్ అని తెలిపారు. తనను కాలేజీలో ఎవరూ ర్యాగింగ్ చేయలేదని, అందరితో స్నేహంగా ఉండేవాడినని స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి రావడానికి గల కారణాన్ని వివరిస్తూ, "2004-05 సమయంలో రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నాను. మా నాన్నగారికి ప్రజల నుంచి లభించే గౌరవాన్ని చూసి స్ఫూర్తి పొందాను. ఆయనకు దక్కిన గౌరవం నాకూ దక్కాలని అహర్నిశలు కష్టపడుతున్నాను" అని లోకేశ్ తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా 'ముస్తాబు' నిర్వహిస్తాం: మంత్రి డీబీవీ స్వామి



**ప్రకాశం, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. ఇవాళ(శనివారం) పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో

2 లో

## ఊహించని పరిణామం



**హైదరాబాద్, డిసెంబర్ 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):**వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టులో కీలక మార్పులు జరగడంతో విచారణ మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు ఈ కేసు అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, తుది దశకు చేరుకోకపోవడం రాజకీయ, న్యాయవర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది తాజాగా నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయాధికారి రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయాధికారిగా పట్టాభిరామారావును నియమించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుత న్యాయాధికారి ఈ నెల 22 తర్వాత రిలీవ్ కావాలని, 29వ తేదీ లోగా నూతన వ్యక్తి పోస్టింగ్‌లో చేరాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మార్పుతో జగన్ అక్రమాస్తుల కేసు విచారణను మరోసారి కొత్త న్యాయాధికారి ప్రారంభించనున్నారు.

2 లో

# ప్లాస్టిక్ రహత రాష్ట్రంగా ఏపీ..

## సీఎం చంద్రబాబు విజన్ ఎలా ఉండబోతోంది..?

సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం. పట్టణాల్లో మున్సిపల్ వ్యవస్థను బలోపేతం చేసి, ప్లాస్టిక్ డ్రెయిన్లలోకి వెళ్లకుండా మూలంలోనే ఆపాలన్నది లక్ష్యం. ఇక మూడోది %-% ప్రజల భాగస్వామ్యం. ఇదే అసలైన గేమ్ ఛేంజర్. ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సహాయక సంఘాలు, మహిళా సంఘాలు బలంగా ఉన్నాయి. క్లాత్ బ్యాగ్‌లు, జూట్ బ్యాగ్‌లు, పేపర్ ప్యాకేజింగ్ తయారీకి మహిళా సంఘాలను భాగస్వాముల్ని చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్లాస్టిక్ తగ్గితే పర్యావరణమే కాదు, గ్రామీణ ఉపాధి కూడా పెరుగుతుంది. ఇదే ఏపీ మోడల్ అంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. పర్యాటక రాష్ట్రంగా ఎదగాలన్న ఆంధ్రప్రదేశ్ ఆశయానికి ఇది కీలకమైన అడుగు. అమరావతి నుంచి అరకు వరకు, విశాఖ నుంచి తిరుపతి వరకు %-% ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా మారితే రాష్ట్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు వస్తుందని. “క్లీన్ ఏపీ %-% గ్రీన్ ఏపీ” అన్న బ్రాండ్ ఇక్కడే రూపుదిద్దుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ప్రతిష్టాత్మకంగా ‘ముస్తాబు’ నిర్వహిస్తాం: మంత్రి డీబీవీ స్వామి

వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటాం:

లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు.

భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఊహించని పరిణామం

జగన్ అక్రమాస్తుల కేసులో గతంలో కూడా పలుమార్లు న్యాయాధికారులు మారడంతో విచారణ ప్రతిసారి మొదటి నుంచి ప్రారంభమవుతోందన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా డిశ్చార్జ్ పిటిషన్ల విచారణ ఇప్పటికీ పూర్తికాకపోవడం గమనార్హం. ఏళ్ల తరబడి కేసు కొనసాగుతున్నా, ప్రధాన కేసులు ట్రయల్ దశకు వెళ్లకుండా నిలిచిపోయాయి. దీనికి కారణం పదేపదే డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడమేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రధాన కేసుల విచారణకు వెళ్లకుండా అడ్డుకునేందుకు జగన్ తరఫున వ్యూహాత్మకంగా డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని న్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ కారణంగా కేసు ముందుకు సాగడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

మరోవైపు, ఈ కేసు త్వరితగతిన విచారించి తీర్పులు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ ఆదేశాలు అమల్లోకి రాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. న్యాయాధికారుల మార్పు, డిశ్చార్జ్ పిటిషన్లపై దీర్ఘకాల విచారణ వంటి అంశాల వల్ల జగన్ అక్రమాస్తుల కేసు ఎప్పటికప్పుడు ఆలస్యం అవుతూనే ఉంది. ఈ పరిస్థితి న్యాయవ్యవస్థపై ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తోంది. రాజకీయంగా కూడా ఈ కేసు ఎప్పుడు ముగుస్తుందన్న అంశం కీలకంగా మారింది. కొత్త న్యాయాధికారి పట్టాభిరామారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత అయినా విచారణ వేగవంతమవుతుందా? ప్రధాన కేసులు ట్రయల్‌కు వెళ్లే అవకాశముందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా జగన్ అక్రమాస్తుల కేసులో జాప్యం అవుతోండటంతో న్యాయ ప్రక్రియపై, కేసు భవితవ్యంపై రాజకీయ, సామాజిక వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## అద్దంకిలో గుండ్లకమ్మ బ్రిడ్జిని నిర్మించాలి: సామ్రాజ్యం



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణంలో శిథిల వ్యవస్థకు చేరిన గుండ్లకమ్మ బ్రిడ్జిని ప్రభుత్వం స్పందించి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అద్దంకి నియోజకవర్గ బీసీవై పార్టీ సమన్వయకర్త మీసాల సామ్రాజ్యం శనివారం ప్రకటన ద్వారా కోరారు. ఉమ్మడి రాష్ట్రాలు వ్యాప్తంగా వచ్చేనెల మూడో తేదీన జిల్లాలో టీచర్లకు తమ అధినేత సత్కారం చేస్తారని ఆమె పేర్కొన్నారు. అలాగే మార్కాపురం జిల్లాకు కాటమరాజు జిల్లాగా పేరు పెట్టాలని తమ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు సామ్రాజ్యం తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ అధినేత రామచంద్ర యాదవ్ పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రామచంద్ర యాదవ్ పర్యటనలకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందని సామ్రాజ్యం తెలియచేశారు.

# అంగనవాడి కార్యకర్తలకు 5జీ స్మార్ట్ ఫోన్లు అందజేత






**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** చీరాల: అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అంగన్వాడీ కార్యకర్తలకు 5%+% స్మార్ట్ ఫోన్లు అందించే కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్వయంగా అంగన్వాడీ సూపర్వైజర్లు,కార్యకర్తలకు, ప్రాజెక్టు ఆఫీసర్లకు 5%+% మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.డిజిటల్ సాంకేతికతతో అంగన్వాడీ సేవలు మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు చేరే అవకాశం ఉందని ఎమ్మెల్యే చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార వివరాలు, హాజరు నమోదు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను మొబైల్ యాప్‌ల ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు, అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# దెబ్బతిన్న వంతెనల మరమ్మత్తు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** బాపట్ల జిల్లా చీరాల తీర ప్రాంతంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వంతెనలు (బ్రిడ్జిలు), రహదారుల మరమ్మత్తు పనులను శనివారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుఫాన్ ధాటికి దెబ్బతిన్న వంతెనల పరిస్థితిని ఎమ్మెల్యే స్వయంగా సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న ఆలస్యంపై అసహనం వ్యక్తం చేస్తూ, ప్రజల రవాణా సౌకర్యార్థం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తుఫాన్ వల్ల తీర ప్రాంత ప్రజలకు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టిందని తెలిపారు. దెబ్బతిన్న వంతెనల మరమ్మత్తు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా జాప్యం జరగకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజా అవసరాల దృష్ట్యా పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రామాపురంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం :** వేటపాలెం మండలం రామాపురంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరియు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య హాజరయ్యారు. రామాపురం గ్రామంలో విద్యార్థులు ప్లే కార్డుల ద్వారా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు.కలెక్టర్ వినోద్ కుమార్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు., ఐసిడిఎస్ స్కిల్ డెవలప్మెంట్ స్టాల్స్, సౌర విద్యుత్ స్టాల్స్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాలుగా మారుస్తూ నీటి మట్టాన్ని పెంచడంలో ఇంకుడు గుంటలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కలుగుతుందని అన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, అలాగే బీచ్లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు తీరా ప్రాంతాల్లో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని అన్నారు.ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, విద్యార్థులు, గ్రామస్థులు కలిసి స్వచ్ఛందంగా పరిసరాలను కాపాడితే గ్రామానికి పర్యాటక ఆకర్షణ ఏర్పడుతుంది. ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు గ్రామాలలో అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైనవి అన్నారు.కార్యక్రమం ముగిసే వరకు విద్యార్థులు, స్థానికులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యతను గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్,ఆర్డీవో, ఎమ్మార్వో , అధికారులు, కూటమి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు అదృశ్యం.



**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 20 రిపోర్టర్ సి. రాము :**అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న గణపతి రాఘవేంద్ర వయస్సు 15 సం, బాలుడు శనివారం స్కూల్లో ఇంటర్వెల్ టైంలో 10.45 గంటలకి స్కూల్ నుండి వెళ్లిపోయినాడు. తర్వాత మధ్యాహ్నం హాస్టల్ కు కూడా వెళ్లక పోవడంతో హాస్టల్ సిబ్బంది బాలుడి తల్లి దండ్రులకు విషయం తెలియజేశారు.గుత్తి, పెద్దవడుగూరు పరిసరాల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ కనపడలేదు. బాలుడి ఆచూకీ తెలిసినవారు ఎస్ ఐ పెద్దవడుగురు 9440796826 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.

# జాతీయ స్థాయి పి.పిటి పోటీలలో సెంటెన్స్ విద్యార్థికి మొదటి బహుమతి



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం: వేటపాలెం స్థానికసెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణ రావు తెలిపారు. ఇటీవల గుంటూరు కల్లం హరనాధరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, వారు నిర్వహించిన జాతీయ స్థాయి స్టూడెంట్ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్ సంకల్ప్-2025 నందు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగములో రెండవ సంవత్సరం చదువుతున్న ఒం లక్ష్మి జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు . గ్రీన్ హౌస్ అనే అంశం పై జరిగిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీలలో ఒం లక్షి ఈ బహుమతి సాధించినట్లు సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి. కిరణ్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని సాధించిన సందర్భముగా ఒం లక్షి ని , డాక్టర్ సి. సుబ్బారావు, (డైరక్టర్, అక్రిడిటేషన్స్), ఆర్. వి. రమణమూర్తి, మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్), కళాశాల లోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్ధిని విద్యార్థులు ఒం లక్ష్మి కి అభినందనలు తెలిపారు .

# చీరాలలో కొండయ్య మార్క్.. మారిన రాజకీయాలు

**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్(గ్రౌండ్ ఎనాలసిస్ స్టోరీ)** చీరాల ఎమ్మెల్యేగా మద్దులూరి మాలకొండయ్య తొలిసారి గెలుపొందాక కూటమి ప్రభుత్వం సారధ్యంలో గతంలో లేని విధంగా అభివృద్ధి పరిగెడుతుంది. ఎమ్మెల్యే కొండయ్య, ఆయన తనయులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం పై ప్రజల నుంచి హర్షధ్వనాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఎవరు ఎమ్మెల్యేగా ఉన్న ప్రజలకు అందుబాటులో లేరని, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల తుఫాన్ లో కూడా తమ ఎమ్మెల్యే కొండయ్య రాత్రింబవళ్లు పర్యటించి విపత్తు నుంచి కాపాడారని వారు గుర్తు చేస్తున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంతో పూర్తిగా ఆయన సమయాన్ని ప్రజలకు కేటాయించటం కొండయ్యకు ప్లస్ గా మారింది. దీనికి తోడు ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేయించడంలో జిల్లాలోని కొండయ్య టాప్ లో ఉండటం, అత్యధిక మందికి సీఎం సహాయనిధి మంజూరు చేయించడంతో ప్రజల అభిమానాన్ని చాటుకున్నాడు. ఇలా ఉండగా ఆయన కుమారులు కూడా పాలన పరంగా ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండటం వారికి కలిసి వచ్చే అంశంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం, అసంతృప్తులను ఏకతాటిపై తీసుకురావటంలో కొండయ్య సక్సెస్ అయ్యారని విశ్లేషకులు చర్చిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రిటికల్ కేర్ మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కొండయ్య అధిష్టానం వద్ద క్రియాశీల పాత్ర పోషించాడని రాజకీయ ఉద్దండులు సైతం ముక్కున వేలుసుకునే పరిస్థితి చీరాలలో నెలకొంది. రోడ్లు, సైడ్ కాలువలు, ఇంటింటికి నీటి కొళాయి వంటి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి అవటంతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన రైల్వే బ్రిడ్జి పై ఇప్పుడు ఎమ్మెల్యే దృష్టి సారించారు.



ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో ఎమ్మెల్యే మాట్లాడినట్లు సమాచారం. అంతేకాకుండా చేనేతలను ఆదుకునే భాగంలో కూడా ఆయన ప్రణాళిక చేస్తున్నట్లు ఆయన అనసూయలు తెలియజేశారు. దీంతో త్వరలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే అడుగులు వేస్తున్నారని తెలుస్తుంది. అయితే తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజకీయ ఉద్దండుడుల ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరు పట్ల అందరినీ ఆశ్చర్యానికి గురిచే అంశంగా మారింది. చీరాల అంటే కొండయ్య, కొండయ్య అంటే చీరాల అనే విధంగా పాలన సాగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యే కొండయ్య సంక్షేమ, అభివృద్ధి పాలన పై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఇది డబల్ రోడ్డు వేయకపోతే మనుషులు చావడం కాయం



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామం నుండి గుంటూరు వెళ్ళే సింగిల్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం వందల మంది ప్రయాణికులు ఈ మార్గం నుండి ప్రయాణిస్తూ ఉంటారు . ఇది డబల్ రోడ్డు వెయ్యకపోతే మనుషులు చావడం కాయం . సింగిల్ రోడ్డు అవడంతో ఎదురెదురు వాహనాలు వస్తే పక్కకు తప్పుకునే కాళీ లేక యాక్సిడెంట్లకు గురయ్య ప్రమాదం పొంచి ఉంది . ఇప్పటికే అనేకమార్లు ఈ మార్గంలో అనేక యాక్సిడెంట్లు జరిగినాయి . పెదకూరపాడు మండల హెడ్ కోటర్ కావడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. అధికారులు ఎక్కువ శాతం గుంటూరు నుండి రావాలన్న ఈ మార్గం నుండి రావాల్సిన పరిస్థితి వారు సైతం ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు సంబంధిత అధికారులు ఈ మార్గంపై దృష్టి సరించాలని ప్రజలు కోరుతున్నారు

# పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

**క్రోసూరు మండల వ్యాప్తంగా 25 పల్స్ పోలియో బూత్ లు ఏర్పాటు**
**వైద్య అధికారులు మహమ్మద్ షాద్, సిరి చందన, జాఫ్రిన్**

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో క్రోసూరు, దొడ్లేరు పిహెచ్సి పరిధిలోని గ్రామాల్లో మొత్తం 25 పల్స్ పోలియో బూత్ లు ఏర్పాటు చేసినట్లు వైద్య అధికారులు షాద్, జాఫ్రీన్, సిరి చందనలు శనివారం పేర్కొన్నారు. క్రోసూరు మండలంలోని క్రోసూరు గ్రామంలో పీహెచ్సీ క్రోసూర్, పంచాయతీ ఆఫీసు క్రోసూర్, చెక్ పోస్ట్ క్రోసూర్, ఎస్సీ కాలనీ క్రోసూర్, ఎర్రబాలెం అంగన్వాడి సెంటర్, సబ్ సెంటర్ పిసపాడు, 88 తాళ్లూరు సత్రం సెంటర్, 88 తాళ్లూరు ఎంపీపీ స్కూల్, ఉయ్యందన ఎంపీపీ స్కూల్, ఊటుకూరు ఆరోగ్య ఉపకేంద్రం, విప్పర్ల సచివాలయం, అందుకూరు ఆరోగ్య ఉప కేంద్రం, బాలమర్రు ఆరోగ్య కేంద్రం, బయ్యవరం ఆరోగ్య ఉప కేంద్రం, బయ్యవరం ఎస్సీ ఏరియా ఎంపీపీ స్కూల్, డి ఎన్ టి స్కూల్ దొడ్లేర్, మెయిన్ ఎలిమెంటరీ స్కూల్ దొడ్లేర్, బీసీ కాలనీ స్కూల్ దొడ్లేర్, మెయిన్ ఎలిమెంట్ స్కూల్ ఆవుల వారి పాలెం, ఎలిమెంట్రీ స్కూల్ పెరికపాడు, అప్పర్ ప్రైమరీ స్కూల్ అనంతవరం, ఆరోగ్య ఉపకేంద్రం హసనాబాద్, గుడిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్, గాదవారిపాలెం అంగన్వాడి సెంటర్, నాగవరం సచివాలయంలో పల్స్ పోలియో కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారులు తెలిపారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ నేడు ఆదివారం అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు వయసు ఉన్న చిన్నారులు కు పోలియో నివారణ చుక్కలు వేయబడతాయని తెలిపారు



పోలియో రహిత భారత దేశం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు సుమారు 5000 మంది పిల్లలకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇద్దరు రూట్ ఆఫీసర్లు ఒక్క మొబైల్ టీం పాల్గొంటుంది ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఫాతిమా, స్టాఫ్ నర్స్ వీరయ్య సూపర్వైజర్ శివుడు, రూట్ ఆఫీసర్లు ప్రహ్లాద్, ప్రేమ రాజ్ ఎఫ్ ఎన్ ఓ షైన తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల సేవే లక్ష్యం గా సాత్విక.



**బిక్కవోలు క్రైం కౌంటర్.డిసెంబర్ 20.** రాయవరం మండలం రాయవరం గ్రామానికి చెందిన కొవ్వూరి తాతారెడ్డి కనక జ్యోతి దంపతుల కుమార్తె "నాగ సాత్విక "పుట్టినరోజు సందర్బంగా ఈ రోజు ఆదివారం బిక్కవోలు మండలం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు పూటలా నిరుపేద వృద్ధులకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు.ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని సాత్విక ను ఆశీర్వదించారు. ఈ సందర్బంగా సాత్విక మాట్లాడుతూ మా తాతయ్య కర్రి నర్సి రెడ్డి మా అమ్మమ్మ బాలా మణికంఠలది బలభద్రపురం కావడం వల్ల అక్కడి కె అర్ కె ట్రస్ట్ ద్వారా జరిగే సేవా కార్యక్రమం లను తెలుసుకోవడం జరిగింది అని, అక్కడ జరిగే పేదల అన్నదానం లో పాల్గొని వారి ఆకలి తీర్చాలనే కోరిక ఈ రోజు తీరిందని అన్నారు. మంచి హృదయం, నిరంతర సేవ, ఎదుటి వారికి సాయపడాలనే తపన పూర్వికుల నుండి సంక్రమిస్తాయని అంటారు. ఈ రోజు పుట్టినరోజు జరుపుకొని ఇక్కడ అన్నదానం చేస్తున్న నాగ సాత్విక తాతయ్య స్వర్గీయ కర్రి నర్సి రెడ్డి బలభద్రపురం గ్రామంలో అందరికీ తలలో నాలుకగా ఉంటూ, ఏ ఇంట్లో ఏ కార్యం జరిగినా తాను ముందునిలబడి ఉండేవాడు, ఏ విషయం లో ఐనా నర్సిరెడ్డిని పిలవండి అనేలా సహాయకారిగాఉండేవాడు. అదే కోవలోకి సాత్విక కూడా వచ్చింది అని ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. తన పుట్టినరోజు అని కాకుండా సంవత్సరంలోఎన్నోరోజులు ఈ అన్నదాన కార్యక్రమం కు ప్రోత్సాహం అందిస్తూ ఉన్న నాగ సాత్విక కు కృష్ణా రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా తమ్ముడు రూప వివేక్ రెడ్డి అక్క నాగ సాత్విక కు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు.

# స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ సీఐ భవాని



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఎక్సైజ్ కార్యాలయం నందు శనివారం స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ భవాని పాల్గొని కార్యాలయం సిబ్బందితో స్టేషన్ చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. ఆవరణము నందు మొక్కలు నాటారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని సిఐ భవాని సూచించారు.

# విద్యార్ధులకు మెటీరియల్ అందజేత



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం లింగాపురం మరియు మల్లాది గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 2026 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్ మోడల్ పేపర్స్ ను విద్యార్థులకు శనివారం అందజేశారు ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## సిడిపిఓ ఝాన్సీ ను అభినందించిన ఎమ్మెల్యే కొండయ్య




**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు శనివారం సిడిపిఓ ఝాన్సీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు 5జి మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు ఫోన్లను అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ద్వారా బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం గురించి సిడిపిఓ ఝాన్సీ ఎమ్మెల్యే కొండయ్య వివరించారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి సక్రమంగా కేంద్రాలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఝాన్సీ విధి నిర్వహణ పట్ల ఎమ్మెల్యే కొండయ్య అభినందనలు తెలిపారు. అంగన్వాడీ పరంగా తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐటిసి బంగారు భవిష్యత్తు వారి సహకారంతో స్టేక్ హెూల్డర్ వర్క్‌షాప్




**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల:** ఐటిసి బంగారు భవిష్యత్తు వారి సహకారంతో గ్రామసిరి ఆధ్వర్యంలో చీరాలలో స్టేక్ హెూల్డర్ వర్క్ షాప్ చీరాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ వి ఎస్ శాస్త్రి, గ్రామసిరి మేనేజర్ అధ్యక్షత వహించడం జరిగింది. గ్రామ సిరి ఐటీసీ ఎంఎస్కే వారి సహకారంతో చేయు కార్యక్రమాలు అన్నింటిని మరియు క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ గురించి శాస్త్రి వివరించారు.

పి అలేఖ్య హార్టికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ మల్లెతోటలు వాటి సాగులో వస్తున్న తెగుళ్లు వాటి నివారణ మార్గాల గురించి వారు వివరించారు వీటితోపాటు పండ్ల తోటలు హార్టికల్చర్ ద్వారా వచ్చే పథకాల గురించి వాటి ద్వారా వచ్చే లబ్ధి గురించి రైతులకు తెలియజేశారు. మున్నంగి జస్వంత్ ఇశ్రా మాట్లాడుతూ ముందుగా రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని చేసుకుని గవర్నమెంట్ నుంచి వచ్చే పథకాలకు అర్హులు కాదని అన్నదాత సుఖీభవ పడాలన్న, ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నా ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని గవర్నమెంట్ ద్వారా వచ్చు వ్యవసాయ పనిముట్లు మరియు స్ప్రింక్లర్స్ 90 శాతం సబ్సిడీతో పొందవచ్చునని వారు తెలియజేశారు. జై కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మాట్లాడుతూ నీటి గుంటలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా తీసుకోవడం వల్ల ప్రతి రైతు వ్యవసాయంలో నీటి సమస్య నుండి పరిష్కారం పొందవచ్చని సూచించారు అనంతరం పండ్ల తోటలను 100% సబ్సిడీతో మూడు సంవత్సరాల మెయింటినెన్స్ ఖర్చులతో ఈ పథకాన్ని ఇంప్లిమెంట్ చేస్తున్నాము అని తెలియజేశారు. పి భారతి మాస్టర్ ట్రైనర్ ఏపీ సీఎన్ ఎఫ్ వారు మాట్లాడుతూ భూమిని 365 రోజులు కప్పి ఉంచాలని వేసవికాలంలో పచ్చి రొట్టెయ్యరులను భూమితో కప్పి ఉంచాలని తర్వాత మనం పండించే వ్యవసాయంలో రసాయనిక ఎరువులతో పాటు ప్రకృతి వ్యవసాయంలో వాడే రసాయనాలు కషాయాలు మరియు ఘనజీవామృతం ద్రవ జీవామృతం, చాప బెల్లం ద్రావణం ఈ వాడటం వల్ల మన వెనకట తరాల వాళ్ళకి మంచి ఆరోగ్యాన్ని మనం ప్రసాదించవచ్చునని భారతీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు చీరాల మరియు వేటపాలెం రైతులు గ్రామసిరి సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ స్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు పాల్గొన్నారు క్రీస్తు జననం సంతోషాన్ని, ఆనందాన్ని లోకానికి తెచ్చిందని సర్పంచ్ తెలిపారు. బైబిల్ నందు బాలుడు నడవవలసిన త్రోవను వాడికి నేర్పితే పెద్దవాడైనప్పుడు దాని నుండి తప్పిపోడు అనే వాక్యాన్ని సర్పంచ్ చాలా చక్కగా వివరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు, ఎస్. శీలం నేని సాంబశివరావు, షేక్ న్యామతుల్లా , సుధాకర్- కవిత శ్రీమతి.అనిత , సోషల్ అసిస్టెంట్ రాధాకృష్ణ , మండల విద్యాశాఖ సిబ్బంది ఎన్ .జయ ప్రకాష్ , వి.శివ పి.సాంబశివరావు, జి.జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట మండలం నాయకులు




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండల కేంద్రంలో అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలోపారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రతినిధులు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించారుస్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి పారిశుద్ధ్య కార్మికులకు కోటి ప్రమాద బీమా కూటమి ప్రభుత్వం కల్పిస్తుందిప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలికాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలిఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం ఎండిఓ కొయ్య శ్రీనివాసరావు మండల డిప్యూటీ తాసిల్దార్ షేక్ జానీ భాష పాడిబండ్ల బాపిరాజు పొన్నగంటి శివయ్య పూల కోటేశ్వరావు పసుపులేటి విష్ణు యు ఆర్ డి మల్లికార్జునరావు గ్రామ కార్యదర్శి పంతులు నాయక్ ఆర్ ఐ నాగేశ్వరావు వెలుగు ఆఫీస్ సిబ్బంది వివిధ హెూదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం.!!



**పామిడి, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 20 రిపోర్టర్ సి. రాము :** శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం. పామిడి నందు ఈనెల (21-12-25.). తేదీ ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ కంటి వైద్య నిపుణులు కంటి వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేష 'న్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు. శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయ

## అంగన్వాడి స్టాల్స్ పై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్

**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** రామపురం లో శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య లు పాల్గొని సిడిపిఓ ఝాన్సీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలు, స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి వస్తువులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఝాన్సీ అంగన్వాడి ద్వారా గర్భిణీలు బాలింతలకు, చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారం గురించి కలెక్టర్ కు వివరించారు. ఆయా సెంటర్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై ఏ విధంగా తరగతులు నిర్వహిస్తున్నారో సిడిపిఓ కలెక్టర్ వినోద్ కుమార్ కు తెలియజేశారు. ఇదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 75 తాళ్లూరు హైస్కూల్లో ముగిసిన కెరీర్ ఆక్టివిటీస్ ఎండ్ ఎక్స్పో




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల15 నుండి జరుగుతున్న "స్కూల్లో కెరీర్ ఫెస్ట్ కమ్ ఎగ్జిబిషన్ ముగిసింది. కెరీర్ అవగాహన,విద్యార్థుల్లో నైపుణ్యం అభివృద్ధి మరియు విశ్వాసంను పెంపొందించు కోవడం, విద్యార్థులలో స్వీయ అవగాహన పెంపొందించు కోవడం,21వ శతాబ్దపు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలాంటి లక్ష్యాలతో ఇది జరిగింది. విభిన్న వృత్తులకు సంబంధించిన వ్యక్తులు దీనిలో పాల్గొన్నారు. విద్యార్థులు కెరీర్ గైడెన్స్ చార్ట్లు,మోడల్స్ చార్ట్ల వృత్తిపరమైన దుస్తులతో థీమ్‌లను ప్రదర్శించారు. క్విజ్, గ్రూప్ డిస్కషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎ. శ్రీనివాస రెడ్డి,ఇబ్రహీం ఖలీలుల్లా, ఒకేషనల్ ట్రైనర్స్ సునీత,ఖనీదా ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన కాపు పేద విద్యార్థుల చదువుల కోసం కంబాల లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**గోకవరం డిశంబర్ 21 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ కట్వా తూర్పుగోదావరి జిల్లా శాఖ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ, ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిడదవోలు గ్రామం కాపు కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కలిగిన పేద కాపు విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమానికి, విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ చేబ్రోలు వెంకటచలం, పలువురు ఉపాధ్యాయులు కలిసి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి తమ అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కాపు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహాయం చేయాలని కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు సహాయంగా లక్ష రూపాయలు చెక్ ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com